# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త






## వైభవంగా వెండినంది ప్రదోష సేవ

శ్రీకాళహస్తి, మే 20 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం శాస్త్రోక్తంగా ప్రదోష నందిసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారి ఉత్సవమూర్తిని ఆలయంలోని అలంకార మండపంలో అలంకరించి సర్వాంగసుందరంగా అలంకరించి పూజలు నిర్వహించి ఆలయంలో ఉన్న వెండి ప్రదోషనందిసేవపై ఆశీనుల్ని చేసి ఆలయంలోనే ప్రదక్షిణ చేశారు. ఈసందర్భంగా కార్యక్రమానికి విశేష సంఖ్యలో భక్తులు హాజరవ్వడంతో ఉత్సవం కన్నులపండువగా సాగింది.

### ఘనంగా శ్రీప్రసన్న ముత్తుమారెమ్మ

# అగ్నిగుండ ప్రవేశం

### భారీ వర్షంలోనూ పోటెత్తిన భక్తులు !!



కుప్పం, మే 20 ప్రభాతవార్త

ఓ పక్క ఉరుములు, మెరుపులు మరో పక్క భారీ వర్షంలోను భక్తులు శ్రీ ప్రసన్న ముత్తు మారెమ్మ అమ్మవారి అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమానికి పోటెత్తారు. సోమవారం రాత్రి శ్రీ ప్రసన్న ముత్తు మారెమ్మ అగ్నిగుండ ప్రవేశం కార్యక్రమంను చేపట్టారు. రాత్రి ఏడున్నర గంటలనుంచి అనూ హ్యంగా భారీ వర్షం మొదలు కాగా అమ్మవారి అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమం వర్షంలోనే కొన సాగింది. మొక్కులు కలిగిన భక్త జనులు అమ్మా గంగమ్మా, ముత్తుమారెమ్మా అంటూ నినాదాలు చేస్తూ నిప్పు కళికలు తొక్కుతూ భక్తి భావాలతో తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. వర్షం ప్రారంభం కాగానే అగ్నిగుండం ఆరిపోకుండా, తడవకుండా చర్యలు చేపట్టారు. అనంతరం తొలుత పచ్చిగెరిగను గుండంలో ప్రవేశం చేయించారు. అనంతరం అనంతరం శ్రీ ముత్తుమారెమ్మ అమ్మవారి కళ్లకు తెర తొలగించిన అనంతరం అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమం చేపట్టారు. మూడు సార్లు అమ్మవారు అగ్నిగుండంలో ప్రవేశించారు. భక్తులు భారీ వర్షాన్ని సైతం ఖాతరు చేయక ఈ కార్యక్రమంను తిలకించేందుకు పోటెత్తడం విశేషం. ఓ పక్క హోరువర్షం కురుస్తున్నా భక్తులు గొడుగులు చేతపట్టుకుని, ఇళ్ల మిద్దెలపై నుంచి అమ్మవారిని దర్శించుకున్నారు. అంతకుముందు ఉదయం 9గంటలకు పెద్దబావి వద్ద గంగపూజ చేపట్టారు. మధ్యాహ్నం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సంప్రదాయ బద్ధంగా అగ్నిగుండంకు పూజాది కార్యక్రమాలు నిర్వహించి గుండంను వెలిగించారు. డిఎస్పీ శ్రీనాథ్ అధ్వర్యంలో అర్బన్ సిఐ రమణ, ఎస్సైలు సుబ్బారెడ్డి, లక్ష్మీకాంత్, సుమన్, శివకుమార్ సిబ్బందిచే భారీ బందోబస్తు చేపట్టారు. కార్యక్రమాల్లో ఆలయ ఇఒ చలపతి, రెస్కో ఛైర్మన్ సెంధిల్‌కుమార్, ఆలయ ఛైర్మన్ కెవి మంజునాథ్‌కుమార్, ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్, మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, వైస్‌ఛైర్మన్ మునస్వామి, అర్చకులు సోమశేఖరశాస్త్రి, పూజారిషణ్ముగం, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# జాతరో.. జాతర

### నేడే తాతయ్యగుంట గంగమ్మజాతర
### అర్ధరాత్రి అమ్మవారికి ప్రత్యేక అభిషేకం







తిరుపతి, మే 20ప్రభాతవార్త: తిరుపతినగరగ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో జరుగుతున్న వారంరోజుల జాతర వేడుకలు చివరి ఘట్టానికి చేరుకున్నాయి. జాతరలో రోజుకో వేషధారణల్లో భక్తులు తమతమ మొక్కులు తీర్చుకుంటున్నారు. సోమ వారం భక్తులు సున్నపుకుండలు వేషధారణలో ఆలయానికి చేరుకుని ఇద్దరు కైకాలకులస్థులు పెద్దగంగమ్మను, చిన్న గంగమ్మను దర్శించుకున్నారు. స్థానికులు వివిధ రకాల వేషాలతో అమ్మవారిని దర్శించుకున్నారు. కాగా జాతరలో వారంరోజులు పాటు రోజుకో అలంకరణలో గంగమ్మ దర్శనమిచ్చి అలసిపోవడంతో సోమవారం అర్ధరాత్రి దాటినతరువాత 12.30గంటలకు ప్రత్యేక అబిషేకం నిర్వహించారు. ఆలయ అర్చకులు,ఆలయ ఈఓ మమత ఈ అభిషేకం నిర్వహించి అమ్మవారిని శాంతింపజేశారు. సోమవారం ఎంఎల్సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం కుటుంబం అమ్మవారికి సారే సమర్పించారు. అమ్మవారి ఆలయంలో జాతరతో మంగళవారం భక్తులకు మెరుగైన సేవలందిస్తామని, పోలీసులు సంయమనంతో సేవాభావంతో విధులు నిర్వహించాలని ఎస్పీ హర్షవర్ధనరాజు తెలిపారు.

# ఖరీఫ్‌కు వేరుసెనగ విత్తనాలు సిద్ధం

### 23వ తేదీ నుండి రైతు భరోసా కేంద్రాల్లో పంపిణీ
### 30 కేజీల బస్తా ధర రూ.1,710



చిత్తూరు, మే 20 ప్రభాతవార్త:

ఖరీఫ్ వేరుసెనగ సబ్సిడీ విత్తనాలు రైతులకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఈ మేరకు మే 23వ తేదీ నుండి రైతు భరోసా కేంద్రాల్లో సబ్సిడీ వేరుసెనగ విత్తనాలను రైతులకు పంపిణీ చేయనున్నారు. జిల్లాలో వర్షాధార పంటగా ఖరీఫ్ సీజన్‌లో మెట్ట ప్రాంతాల్లో విస్తారంగా రైతులు వేరుసెగన పంట సాగు చేస్తారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 55 వేల హెక్టార్ల సాధారణ విస్తీర్ణంలో రైతులు వేరుసెగన పంటను సాగు చేస్తారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వేరుసెనగ పంటకు డిమాండ్ అధికంగా వుండటంతో ప్రతి ఏడాది ప్రభుత్వం రైతులకు సబ్సిడీ ధరకు వేరుసెనగ విత్తనాలను పంపిణీ చేస్తోంది. జిల్లాకు 38,655 క్వింటాళ్ళ వేరుసెనగ విత్తనాలు రైతులకు పంపిణీ చేయడానికి సిద్ధంగా వున్నాయి. జిల్లాలో రైతులకు పంపిణీ చేయడానికి రెండు రకాల సబ్సిడీ వేరుసెనగ విత్తనాలు ప్రస్తుతం అందుబాటులో వున్నాయి. ప్రభుత్వం రైతులకు పంపిణీ చేస్తున్న వేరుసెనగ విత్తనాలను 40 శాతం సబ్సిడీతో పంపిణీ చేస్తోంది. కె6టిసిజిఎస్-1694 రకం వేరుసెనగ 30 కేజీల సబ్సిడీ విత్తనం ధర రూ.1710గా నిర్ణయించారు. అలాగే నారాయణి సబ్సిడీ వేరుసెగన విత్తనం 30 కేజీల బస్తా రూ.1,746గా నిర్ణయించారు. ఖరీఫ్ వేరుసెనగ సబ్సిడీ విత్తనాలు అవసరమైన రైతులు ముందుగా రైతు భరోసా కేంద్రాలకు వెళ్ళి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. పట్టాదారు పాసుపుస్తకం లేదా 1బి, ఆధార్ కార్డు జెరాక్స్, మొబైల్ ఫోన్ తీసుకెళ్ళి గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సివుంటుంది.

## తిరుపతి డిఎస్పీగా రవిమనోహరాచారి

తిరుపతి, మే 20ప్రభాతవార్త:



ఎన్నికల అనంతరం చోటు చేసుకున్న పరిణామాలతో తిరుపతిలో ఇద్దరు డిఎస్పీలు, ఇద్దరు సిఐ లను సస్పెండ్ చేయడంతో వారి స్థానంలో కొత్తవారిని నియమించారు.ఎన్నికల సంఘం ఆదేశాలతో ఈ మేరకు సోమవారం తిరుపతి డిఎస్పీగా ఏసిబిలో ఉన్న రవిమనోహరాచారిని, ఎస్‌బి డిఎస్పీగా అనంతపురం విఆర్‌లో ఉన్న ఎం.వెంకటాద్రి, అలిపిరి సిఐగా ఎం.రామారావును, తిరుపతి ఎస్‌బి సిఐగా విశ్వనాధచౌదరిని నియమించింది. వీరంతా రేపటిలోపు బాధ్యతలు చేపట్టాలని పేర్కొన్నారు.

# రెండు కార్లు ఢీ

### పదేళ్ల చిన్నారి మృతి
### మరో ఐదుగురికి తీవ్రగాయాలు





మృతిచెందిన చిన్నారి ఇషా షమీనా




నారాయణవనం, మే 20 ప్రభాతవార్త : మండలంలోని నారాయణవనం మండలం అరణ్య కండ్రిగ పంచాయతీ పరిధిలో ఉన్నత పాఠశాల వద్ద సోమ వారం రాత్రి 9గంటల ప్రాంతంలో నాగలాపురం నుంచి రేణిగుంటకు వస్తున్న కారుని మరో కారు ఎదురుగా వచ్చి ఢీకొనడంతో ఓ 10 ఏళ్ల చిన్నారి దుర్మరణం చెందింది. ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా వున్నాయి. రేణిగుంటకు చెందిన బషీర్ కుటుంబ సభ్యులు సోమవారం మధ్యాహ్నం నాగలాపురం మండలం టిపికోటలోని ఓ శుభ కార్యక్రమానికి వెళ్లారు. కార యక్రమం ముగించుకొని తిరుగు ప్రయాణంలో అరణ్యకండ్రిగ వద్దకు రాగానే పుత్తూరు నుంచి చెన్నై వైపు వెళ్లే మరో కారు అతివేగంగా వచ్చి ఢీకొంది. ప్రమాదంలో ఇషా షమీనా(10) సంఘటన స్థలంలోనే మృతి చెందింది. చిన్నారి తమ్ముడు సాధిక్(8)కి, బషీర్‌ఖాన్(52), షేక్ రజీక్(35), అజీర్(45), షేక్ యాసీన్(29)లకు తీవ్రగాయాలయ్యాయి. గాయపడ్డ వారిని తిరుపతి రుయాకు 108లో తరలించారు. అయితే ప్రమాదానికి కారణమైన చెన్నైకి చెందిన కారు తప్పించుకుని వెళ్లిపోయినట్టు స్థానికులు తెలిపారు. స్థానిక ఎస్ లక్ష్మీనారాయణ కేసుదర్యాప్తు చేస్తున్నారు.

# చేనేత కడుపు కోత - ఆదుకోని సొసైటీలు

వెంకటగిరి, మే 20 ప్రభాతవార్త:



చీరలను నేస్తున్న చేనేత కార్మికులు



జాతీయ స్థాయి గుర్తింపు పొందిన వెంకటగిరి చీర

వెంకటగిరి చేనేత కార్మికులు నేచే చీరలు అంటే కేవలం తిరుపతి జిల్లాకే పరిమితం కాదు, రాష్ట్ర స్థాయి నుంచి దేశస్థాయిలో ఎంతో గుర్తింపు పొందాయి. వెంకటగిరి చీరలకు మార్కెట్‌లో మంచి గుర్తింపుతో పాటు డిమాండ్ ఉంది. అయితే చీర నేచే కార్మికుని జీవనం మాత్రం దుర్భరంగా ఉంది. రోజు రోజుకి నేత కార్మికుల బ్రతుకులు భారంగా మారుతున్నాయి. రెక్కడితేగాని డొక్కాడని పరిస్థితిలో సతమతవుతున్నారు. వెంకటగిరి మండలంలో అధిక శాతం చేనేత కార్మికులే అధికంగా ఉన్నారు. అయితే నేతన్న కష్టపడి ఒక చీర నేస్తే వచ్చే కూలీ రూ. 100 నుంచి రూ. 150 మాత్రమే. అయితే వాటిని యాజమానులు అధిక రేట్లుకు అమ్ముకొని నేత కూలీలకు మాత్రం తక్కువ రేట్లు ఇస్తున్నట్లు కార్మికులు వాపోతున్నారు. అదుకోవలసిన చేనేత సొసైటికూడా అంతంత మాత్రమే అవడంతో కార్మికుల బ్రతుకులు రోజురోజుకి దిగజారి పోతున్నాయని నేతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బంగారుపేట, బోప్పాపూరం, అనందంపురం, జంగాలపల్లి తదితర ప్రాంతాల్లో ఉన్న నేత కార్మికులు ప్రతినిత్యం నేత నేస్తేనే కాని పూటగడవని పరిస్దితిల్లో ఉన్నారు. ప్రభుత్వం చేనేత కార్మిక సొసైటిలకు తగిన ప్రోత్సాహం కల్పించి, ఆదుకోనే విధంగా చేయాలని కార్మికులు

### బ్రహ్మోత్సవంలో ' రథోత్సవం '

# భక్తుల్లో ఆనందోత్సవం...!



మృత్యుంజయేశ్వరస్వామి రథోత్సవ దృశ్యం

చౌడేపల్లి, మే 20 ప్రభాతవార్త

స్థానిక మృత్యుంజయేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం జరిగిన రథోత్సవం భక్తులను అలరించింది. స్వామివారి ఆలయంలో జరుగుతున్న వాహన ఉత్సవాల్లో రథోత్సవానికి ప్రాముఖ్యత వుంది. బలిజసంఘం వారు ఉభయదారులుగా వ్యవహరించిన రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకుడు రాజశేఖర్ దీక్షితులు, కుమార స్వామి, మహేష్‌ల ఆధ్వర్యంలో వివేషాభిషేకాలు, అలంకరణ గావించారు. రథాన్ని వివిధ రకాలపూలతో సుందరంగా అలంకరించారు. ప్రసన్న పార్వతీ సమేత మృత్యుంజయేశ్వరస్వామి ప్రతి ఇంటి నుంచి పూజలందుకొన్నారు. పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది.


ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట : జెసి పి.శ్రీనివాసులు

కల్యాణ వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు ప్రారంభం

చిత్తూరు గంగజాతరకు పక్కా బందోబస్తు : ఎస్పీ

4లో





## గంగజాతర ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్

చిత్తూరు, మే 20 ప్రభాతవార్త:



చిత్తూరు నగరంలో గంగజాతర పుర స్కరించుకుని మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఏర్పాట్లను సోమవారం మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జె.అరుణ పరిశీలించారు. మున్సిపల్ కమీషనర్ సోమవారం నగర పరిధిలో గంగ జాతర జరిగే ఎనిమిది ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా గంగజాతర పురస్క రించుకుని నగర పాలక సంస్థ చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి జాతర నిర్వాహకులకు మాట్లాడారు. గంగజాతర కోసం నగర పాలక సంస్థ పరిధిలోని ఇంజనీరింగ్, ప్రజా ఆరోగ్య విభాగంకు సంబంధించి సుమారు 580 మంది సిబ్బందిని షిఫ్ట్‌ల వారీగా విధులు కేటాయించినట్లు ఆమె పేర్కొన్నారు. అలాగే ఉద్యోగులు, అధికారులు షిఫ్ట్‌ల వారీగా పనులను పర్యవేక్షిస్తారన్నారు. జాతర సందర్భంగా రెండు రోజుల పాటు పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని నగరపాలక ఆరోగ్య అధికారి డాక్టర్ అనిల్‌కుమార్, శానిటరీ ఇన్స్‌పెక్టర్లను ఆమె ఆదేశించారు. క్రమం తప్పకుండా చెత్తను తొలగించే ఏర్పాట్లు చేపట్టాలని, ఎక్కడా పారిశుధ్యలోపం కల్పించకూడదన్నారు. అలాగే మంచినీరు, వీధి దీపాల ఏర్పాట్లపై ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బందికి కమీషనర్ దిశానిర్ధేశం చేశారు. అవసరమైన ప్రాంతాల్లో వైద్య శిబిరాలు న్విహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ సహాయ కమీషనర్ రామకృష్ణుడు, ఎంఇ గోమతి, ఎంహెచ్ఓ డాక్టర్ అనిల్‌కుమార్‌నాయక్, డిఇలు వెంకటప్రసాద్, రమణ, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు చిన్నయ్య, లోకనాదం, నరసింహ, ఎఇలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వరసిద్దుని సేవలో సింహాచలం దేవస్థానం ఈఓ

కాణిపాకం, మే 20 ప్రభాతవార్త:



శ్రీసింహాచలం దేవస్థానం ఈఓ శ్రీనివాసమూర్తి సోమవారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆయనకు వేదమండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అలాగే శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారి వెంట టెంపుల్ ఇన్స్‌పెక్టర్ విష్ణుష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలపై తక్షణ స్పందనతో పనిచేద్దాం

–ఎంపిపి అక్కిసాని భాస్కరరెడ్డి

పుంగనూరు,మే 20 ప్రభాతవార్త



ప్రజాసమస్యలపై తక్షణం చర్యలు తీసుకుని గ్రామాలను బాగుచేసేందుకు ముందుకు వెడు తామని ఎంపిపి అక్కిసాని భాస్కరరెడ్డి అన్నారు. సోమవారం మండలపరిషత్తు సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఎంపిపి భాస్కరరెడ్డి మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి,ఎంపి మిధున్‌రెడ్డిలు సూచించిన విధంగా గ్రామాలలోకి అధికారులే వెళ్ళి ప్రజాసమస్యలను గుర్తించాల్సి ఉందన్నారు. వేసవిలో మంచినీటి సమస్యతో పాటూ ప్రజల ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తే అవకాశాలుంటాయన్నారు. గ్రామాలలో ఇప్పటికే మంచినీటి కోసం అన్ని ప్రాంతాలలో మంచి సదుపాయాలు కల్పించామని, పైప్ లీకేజిలు,కుళాయిలు విరిగిపోవడం వంటి సమస్యలను గుర్తించాలన్నారు. పిఎంకే ఉడా ఛైర్మన్ వెంకటరెడ్డియాదవ్,బోయకొండ గంగమ్మ కమిటీ ఛైర్మన్ నాగరాజరెడ్డి,వైస్ ఎంపిపిలు ఈశ్వరమ్మ,సరోజమ్మ,సర ్పంచ్‌లు ప్రజాప్రతినిధులు,అధికారులు,సిబ్బంది

## 23 నుంచి రైతులకు వేరుసెనగ విత్తనాలు పంపిణీ

– మండలానికి చేరిన 1658 క్వింటాళ్ల విత్తనాలు !!

శాంతిపురం, మే 20 ప్రభాతవార్త



మండలంలో ఉన్న రైతులకు ఖరీఫ్ సీజనులో సాగు చేసేందుకు ప్రభుత్వం తరపున రాయితీ విత్తనాలను ఈనెల 23వతేది నుంచి రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపిణీ చేయను న్నట్లు వ్యవసాయాధికారి అప్పోజి తెలిపారు. మండలానికి ప్రస్తుతం 1658.90క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. విత్తన బస్తా పూర్తి ధర రూ 9800లు కాగా రాయితీపోగా రైతులకు రూ 1710లకు ముప్పై కిలోల విత్తనాల బస్తాలను పంపిణీ చేస్తామన్నారు. మండలంలోని 17 రైతు భరోసా కేంద్రాల్లో ఈనెల 23–25తేదీల్లో విత్తనాలను రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులు విధిగా తమ ఆధార్, పాసుపుస్తకాలు, మొబైల్ ఫోన్‌తో ఆర్‌బికె కేంద్రాలకు రావాల్సి ఉందన్నారు.

## నేడు శ్రీ తిరుపతి గంగమాంబ శిరస్సు ఊరేగింపు

కుప్పం, మే 20 ప్రభాతవార్త

జిల్లాలో ప్రసిద్ధి చెందిన కుప్పం శ్రీ తిరుపతి గంగమాంబ జాతరలో భాగంగా మంగళవారం శ్రీ తిరుపతి గంగమ్మ అమ్మవారి శిరస్సు ఊరేగింపు కార్యక్రమం జరగనుంది. ఉదయం స్థానిక పాతపేట వద్ద గల పెద్ద బావి వద్ద అమ్మవారి కళ్లకు తెర తొలగించిన అనంతరం అమ్మవారి శిరస్సును 24గంటలపాటు కుప్పం పట్టణంలో ఊరేగిస్తారు. తదనంతరం బుధవారం ఉదయం అమ్మవారి శిరస్సు ఆలయంకు చేరుకున్నాక విశ్వరూప దర్శనం ఉంటుంది. అమ్మవారి శిరస్సు ఊరేగింపు, విశ్వరూప దర్శన కార్యక్రమాలకు భక్తులు వేల సంఖ్యలో విచ్చేస్తారు. అమ్మవారి శిరస్సు ఊరేగింపు సందర్భంగా మొక్కులు కలిగిన వేలాది భక్తులు అమ్మవారికి జంతుబలులిచ్చి మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. అమ్మవారి జాతరకు సంబంధించి రెస్కో ఛైర్మన్ జిఎస్ సెంధిల్‌కుమార్, ఆలయ ఛైర్మన్ కెఎ మంజునాథ్‌కుమార్, ఇఒ చలపతి, దేవదాయ శాఖ అధికారుల నేతృత్వంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. అమ్మవారి శిరస్సు ఊరేగింపుతో పట్టణం కోలాహలంగా మారనుంది. ఇప్పటికే వివిధ ప్రాంతాలనుంచి భక్తాదులు పెద్ద సంఖ్యలో కుప్పం నియోజకవర్గంకు చేరుకున్నారు. అమ్మవారి విశ్వరూప దర్శనం కోసం ఆలయం వద్ద ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. అమ్మవారి దర్శనం కోసం సామాన్య భక్తులకు ఉచిత దర్శనం కల్పించనున్నారు.

## అమ్మవారికి నాగ జ్వాలా కిరీటం వితరణ

పలమనేరు టౌన్,మే 20,ప్రభాతవార్త:



పట్టణంలో మారెమ్మ ఆలయానికి పలమనేరు పట్టణం రంగాపురానికి చెందిన హరిబాబు రాములమ్మ దంపతుల కుమార్తె బసవేశ్వరి సహకారంతో సోమవారం ఉదయం నాగ జ్వాలా కిరీటం వితరణ చేశారు. అమ్మవారికి ప్రత్యేకంగా తయారు రూ.1.50లక్షల విలువ చేసి 1.50 కేజీల వెండితో కిరీటం చేపట్టి ఆలయంలో ఆమ్మవారికి అలంకరించారు. ఈ మేరకు ఆలయ నిర్వహకులు బాబు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించి అమ్మవారికి కిరీటాని అలంకరించారు. ఈ కార్యక్రమంలో హరిబాబు,రాములమ్మ,బసవేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పులివర్తి నానిని పరామర్శించిన చిట్టిబాబు

పాలసముద్రం, మే 20 ప్రభాతవార్త:



తిరుపతి స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొంది తన నివాసంతో ప్రస్తుతం విశ్రాంతి తీసుకొంటున్న చంద్రగిరి తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తినానిని సోమవారం రాష్ట్ర తెలుగుదేశం కార్యనిర్వాహక కార్యదర్శి భీమినేని చిట్టిబాబు పరామర్శించారు. ఈ సందర్భంగా భీమినేని చిట్టిబాబు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి సంఘటనలు దురదృష్టకరమని, దీనికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## సిసిటివి కెమరాల మరమ్మతులపై ఉచిత శిక్షణ

చౌడేపల్లి, మే 20 ప్రభాతవార్త

సిసిటివి కెమరాల మరమ్మతులు, ఇన్‌స్టాల్‌పై ఉచిత శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు ఐకెపి ఎపిఎం నర్వోత్తమరెడ్డి తెలిపారు. తిరుపతి జిల్లా చంద్రగిరి ద్వారకానగర్‌లోని యూనియన్ బ్యాంకు వారి ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి శిక్షణా సంస్థచే 13రోజులపాటు శిక్షణ ఉంటుందన్నారు. ఈనెల 23నుంచి ప్రారంభమయ్యే శిక్షణలో 19–40యేళ్ళ మధ్య వయస్కులై వుండి టెన్త్ చదివిన పురుషులు మాత్రమే అర్హులన్నారు. సిసిటివి, కెమరా ఇన్‌స్టాలింగ్, మరమ్మతులు, సెక్యూరిటీ అలారమ్స్, స్మోక్ డిక్టెటర్‌పై శిక్షణలిస్తారనీ, మరిన్ని వివరాలకు 7989680587, 9494951289నంబర్లకు సంప్రదించాలని కోరారు. నిరుద్యోగ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## 23 నుంచి ఖరీఫ్ సీజన్ సబ్సిడి వేరుశెనగ విత్తనాలు పంపిణీ

వెదురుకుప్పం, మే 20 ప్రభాతవార్త :

ఖరీఫ్ సీజన్‌లో వేరుశెనగ పంట వేయడానికి అవసరమైన సబ్సిడీ వేరుశెనగ విత్తనాలను మే 23 నుంచి పంపిణీ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారిణి వనిత సోమవారం తెలిపారు. మండంలో ఖరీఫ్ వేరుశెనగ పంట పండించడంకు సిద్ధమైన రైతులకు కావలసిన రాయితీ విత్తనాలు అందజేయడం జరుగుతుందని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విత్తనాలు కావలసిన రైతులు సంబంధిత రైతు భరోసా కేంద్రం సిబ్బంది వద్దకు ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, ఫోన్ నంబరు తీసుకు వెళ్ళి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూరైన తరువాత ఆర్‌బికె సిబ్బంది టోకెన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఫోన్ నంబర్‌తో పాటు


టోకెన్ తీసుకువెళ్ళితే ఆర్‌బికె సిబ్బంది విత్తనాలు అందజేస్తారని చెప్పారు. ప్రభుత్వం 40 శాతం రాయితీతో కె6 రకం 30 కెజీల బస్తా 1710 రూపాయలు, నారాయణీరకం 30 కెజీల బస్తా 1746 రూపాయలకు రైతులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. అవసరమైన రైతులు అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

## రైలు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

పాకాల, మే 20, ప్రభాతవార్త

రైలు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానిక రైల్వే పోలీసులు వివరాల మేరకు ఊట్లవారి పల్లి గ్రామానికి సమీపంలోని ఒక గుర్తు తెలియని మగ శవం వయస్సు సుమారు 40 సంవత్సరాలు ఉంటుందన్నారు. పాకాల పూతలపట్టు రైల్వేస్టేషన్ల మధ్య ఉట్లవారిపల్లి సమీపంలో కెఎం నెంబర్. 61/15–17 పోస్ట్‌ల మధ్య రైలు నుండి ప్రమాదవశాత్తుగాని, క్రిందపడి గానీ లేదా ట్రాక్ దాటుతుండగా ఏదో గుర్తు తెలియని రైలుచే గుద్దబడి చనిపోయినాడు. మృతుడు నలుగు రంగు లోయర్ బ్లూ కలర్ చెక్స్ షర్ట్ ధరించి ఉన్నాడు. మెడలో స్టీల్ గొలుసు కలదు. ఆచూకీ తెలిసిన యెడల చిత్తూరు రైల్వే ఎస్ఐ ప్రవీణ్ కుమార్‌ని సంప్రదించాలని తెలిపారు. మృతదేశాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రైల్వే ఎస్ఐ ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రామాల్లో ఇళ్ల నుంచి చెత్తసేకరణకు బకెట్లు సిద్ధం



కుప్పంరూరల్, మే 20 ప్రభాతవార్త

గ్రామాల్లో ఇళ్ల నుంచే నేరుగా చెత్త సేకరణకు ప్రభుత్వం తరపున బకెట్లు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఎన్నికల కోడ్ ముగిశాక గ్రామాల్లో ఈ చెత్త సేకరణ బకెట్లను ప్రజలకు పంపిణీ చేయనున్నారు. స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా ఈ చెత్త సేకరణ బకెట్ల ద్వారా గృహాల నుంచే పంచాయతీ కార్మికులు చెత్తను సేకరించనున్నారు. కుప్పం మండలానికి సంబంధించి 22వేల బకెట్లు సోమవారం చేరుకోగా వీటిని మండల కార్యాలయంలో భద్రపరిచారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## డాక్టర్ నిర్లక్ష్యం - శిశువు మృతి


వాకాడు, మే 20 ప్రభాతవార్త



వాకాడు మండలం నిడుగుర్తి గ్రామ పిహెచ్‌సి ప్రభుత్వ వైద్యశాలలో గర్భస్థ శిశువు మృతి చెందిన సంఘటన వివాదస్పదమైంది. శిశువు మృతికి డాక్టర్ రామకృష్ణ కారణమంటూ కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. సుఖ ప్రసవం చేస్తానని వైద్యుడు చెప్పిన మాటలు నీటి మూటలయ్యాయి. ప్రసవం సమయంలో బిడ్డ గర్భంలోనే మృతి చెందడం ఆందోళనకు దారి తీసింది. కుటుంబ సభ్యుల వివరాల మేరకు వాకాడు మండలం మూలపడవ పంచాయితీ పరిధిలోని నలగామాల గ్రామానికి చెందిన ముంగర వెంచురెడ్డి భార్య వాసంతి గర్భిణీ కావడంతో పురిటి నొప్పులు వస్తున్నాయని భర్తకు తెలపడంతో వెంటనే ఆమెను తీసుకొని నిడుగుర్తి వైద్యశాలకు వచ్చి డాక్టర్‌ను కలిశారు. డాక్టర్ సలహా మేరకు తాను నార్మల్ డెలివరీ చేసి తల్లి బిడ్డను క్షేమంగా ఇస్తానని వారికి తెలిపారు. కొద్దిపేపటి సమయానికి వారు వైద్య అధికారిని సంప్రదించి అవసరమైతే మేము మెరుగైన ఆసుపత్రికి వెళ్తామని తెలిపారు. వైద్య అధికారి తాను ఫ్రీ డెలివరీ చేస్తానని పదేపదే చెప్పారు. సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు సమయంలో శిశువు మృతి చెందిన బిడ్డను చూసి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ వైద్య అధికారి నిర్లక్ష్యంతోనే శిశువును కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి శిశువు మృతిపై న్యాయ విచారణ చేపట్టి వైద్య అధికారిపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరారు.

## పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

గూడూరు, మే 20, ప్రభాతవార్త




గూడూరు పట్టణంలోని డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్‌లో రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో 20 మంది పేదకు ఫల సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి దాతలుగా నాగరాజా రెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. క్లబ్ అధ్యక్షులు సనత్ రెడ్డి మాట్లాడుతూ నాగరాజా రెడ్డి మనవడు పుట్టినరోజు పేదల మధ్యలో, రోటరీ సభ్యుల సమక్షంలో జరుపుకోవడం సంతోషమని తెలిపారు. రోటరీ సభ్యులు చిరంజీవి చైతన్ విశ్రాంక్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాశిన నాగులు, ధనంజయ రెడ్డి, బొమ్మిడి శ్రీనివాసులు, డివి సుబ్రమణ్యం, తాళ్లూరు శ్రీనివాసులు, ఎస్ఎల్ఎన్ బాబు, గిరిబాబు, పి. రామ్మోహన్, ఎం. శ్రీనివాసులు పాల్గొన్నారు.

## హనుమాన్ శోభాయాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ

వెంకటగిరి టౌన్, మే 20, ప్రభాతవార్త



జూన్ నెల ఒకటో తేది జరగబోవు హనుమాన్ శోభాయాత్ర వాల్ పోస్టర్‌ను నిర్వాహకులు ఆవిష్కరిం చారు. జూన్ 1వతేది సాయంత్రం నాలుగు గంటలకు ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ జూని యర్ కళాశాల మైదానం నుండి శోభాయాత్ర ప్రారంభమవుతుం దని నిర్వాహకులు తెలిపారు. శోభాయాత్రకు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వడ్లమూడి భాస్కర్, సుబ్రమణ్యం, గూడూరు వవెంకటేశ్వర్లు, అడపాల రాము, ఆనంద్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఎన్డీఏ కూటమిదే అధికారం

మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

వెంకటగిరి టౌన్, మే 20, ప్రభాతవార్త



రాష్ట్రంలో ఎన్డీఏ కూటమిదే అధికారమని మాజీ ఎమ్మెల్యే, టిడిపి అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరిలోని ఆయన నివాస గృహంలో పలువురు నాయకులు, కార్యకర్తలు కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి జనసేన బిజెపి కూటమి రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు. జూన్ 4వ తేదితో రాష్ట్రానికి సిఎం జగన్మోహన్ రెడ్డి పీడ విరగడవుతుందని చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు. ఆయన వెంట మాజీ ఏఎంసి ఛైర్మన్ రాజేశ్వర రావు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కెవికె ప్రసాద్ నాయుడు, తదితరులు ఉన్నారు.

## ఎన్‌బీకేఆర్ అధ్యాపకుడుకి డాక్టరేట్

కోట,మే 20 ప్రభాతవార్త



కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఐఎస్ టిలో ఇసిఈ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న జి.నాగార్జున్ రెడ్డి కి జేఎన్‌టియు విశ్వ విధ్యాలయం వారు (అనంతపురం) డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. నాగార్జున్ రెడ్డి ఆప్టిమైజ్‌డ్ డీప్ లెర్నింగ్ ఫ్రేమ్ వర్క్ అనే అంశం పై ఎన్‌బికేఆర్ లో ఇసిఈ విభాగంలో ప్రొపెసర్ గా పనిచేస్తున్న డా.కె.నాగిరెడ్డి పర్యేవేక్షణలో పరిశోధన చేశారు. ఆమేరకు సోమవారం కళాశాల డైరెక్టర్,డాక్టర్, వి.విజయకుమార్ రెడ్డి , ఇసిఈ విభాగాధిపతి డా.హరినాథ్‌రెడ్డి లు నాగార్జున్‌రెడ్డి ని అభినిందించారు.

## మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన డిఆర్

కోట,మే 20 ప్రభాతవార్త



వెంకటగిరి నియోజవర్గం పరిశీలకులు, వైకాపా సిఇసి సభ్యులు కొడవలూరు ధనంజయరెడ్డి అటవీశాఖ, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని సోమవారం తిరుపతిలోని ఆయన నివాసంలో కలిశారు. గూడూరు, వెంకటగిరి నియోజకవర్గంలోని జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సరళిపై ఆయన తో దనంజయరెడ్డి చర్చించారని డిఆర్‌వర్గాలు తెలిపాయి.

## రైలు ఢీకొని వ్యక్తి మృతి

నాయుడుపేట, మే 20 ప్రభాతవార్త

నాయుడుపేట రైల్వేస్టేషన్ సమీపంలో రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. ఈ వ్యక్తి రైలు పట్టాలు దాటుతున్న సమయంలో రైలు ఢీకొన్నట్లు స్థానికులు తెలిపారు. మృతదేహాన్ని నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలావుంటే రైలు ఢీకొనడంతో మృతదేహం గుర్తుపట్టలేని విధంగా తయారైంది.

## జిల్లాలోని వెంకటగిరి అత్యధిక మెజారిటీ

నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి

వాకాడు, మే 20, ప్రభాతవార్త



తిరుపతి జిల్లాలోని ఉన్నటువంటి ఏడు నియోజకవర్గాల కంటే వెంకటగిరి భారీ మెజార్టీ వస్తుందని రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డు ఛైర్మన్, తిరుపతి జిల్లా అధ్యక్షులు, అసెంబ్లీ వైసిపి అభ్యర్ధి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం వాకాడులోని నేదురుమల్లి నివాసంలోని ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 2019 సంవత్సరంలో 151 అసెంబ్లీ స్థానాలు, 22 ఎంపి స్థానాలు గెలుపొందామని, అంతకుమించి 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 175 సీట్లు తగ్గకుండా అసెంబ్లీ స్థానాలు గెలుపొందడం ఖాయమని, మరోసారి జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం, జూన్ 9న విశాఖలోని ప్రమాణస్వీకారం అత్యంత భారీ స్థాయిలో ఉంటుందన్నారు. తన తండ్రి జనార్ధన్ రెడ్డి హయాంలో వెంకటగిరితో పాటు గూడూరు, సూళ్లూరుపేట కూడా తామే చూసుకోవడం జరుగుతుందన్నారు. ఆ క్రమంలోనే తాను వెంకటగిరితో పాటు గూడూరు సూళ్లూరుపేట నియోజకవర్గాల్లో కూడా తన వంతు తన అభ్యర్థులు గెలుపు కోసం కృషి చేశానన్నారు. ఆయన వెంట వాకాడు వాకాడు ఉప సర్పంచ్ పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మధుసూధన్ రెడ్డి, ఎంపిటిసి కృష్ణా రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు వెంకట రమణయ్య, సుధాకర్ నాయుడు, గూడూరు సుధాకర్ రెడ్డి, చిట్టమూరు మండల వైకాపా కన్వీనర్ శ్రీనివాస రెడ్డి, నాగూర్ రెడ్డి , శేషురెడ్డి, గూడూరు వెంకటేశ్వర్ల రెడ్డి, వాకాటి రవికుమార్, పెంచల్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పనికి తగ్గట్టుగా దక్కని డబ్బులు

ఎన్నికల విధుల పట్ల ఉద్యోగుల పెదవి విరుపు

కోట,మే 20 ప్రభాతవార్త

ఎన్నికల విధల పట్ల ఉద్యోగుల పెదవి విరుస్తున్నారు. కష్టానికి తగ్గట్టుగా చెల్లింపులు చేయలేదని పైగా అల్పారాలు భోజనాలు సకాలంలో రాకపోవడమే కాకుండా రుచికరంగా లేవంటూ నిట్టూర్చుతున్నారు. చెల్లింపులు ఒక్కో జిల్లాలో ఒక్కోరకంగా ఇచ్చారని పీఓలకు ఒక రకంగా ఏపీఓలు మరో రకంగా ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు రోజుల పాటు చేసిన గొడ్డు చాకిరికీ తగ్గట్టుగా చెల్లింపులు చేయలేదని ఈసీ నిర్ణయంచిన అమోద్యయోగ్యంగా లేదని వాపోతున్నారు. ఎన్నికలకు సంబంధించిన అంశంతో పాటు ఈసీతో కూడిన వ్యవహారం కావడంతో పైకి ఏమీ మాట్లాడడం లేదు. ఈనెల 13 న ఏడు అసెంబ్లీ,ఒక లోక్ సభ క స్ధానాకి ఎన్నికలు జరిగాయి. ఎన్నికల నిర్వహాణకు కోట మండలం నుంచి 286 మంది జిల్లాలో వివిధ నియోజకవర్గాల్లో విధులకు హాజరుయ్యారు. వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. అక్కడ నుంచి ఎన్నికల సామగ్రితో అదే రోజు రాత్రికి పోలింగ్ కేంద్రాలకు వేళ్లారు. పోలింగ్ బూత్‌లు ఏర్పాట్లు, ఇతరత్రా పనులు పూర్తి చేసుకుని పడుకొనేసరికి రాత్రి 12 గంటలు దాటింది. పలు పోలింగ్ కేంద్రాల్లో సరైన వసతులు లేవని చెబుతున్నారు. మళ్ల ఉదయం 4 గంలకే నిద్రలేచి పోలింగ్ ప్రక్రియను చేపట్టామని అప్పటి నుంచి మళ్లీ ఈవీఎంలు అలప్పగించేసరికి 14 వ తేదీ ఉదయం అయ్యిందన్నారు. దాదాపు మూడు రోజుల పాటు శ్రమించామని రెండు శిక్షణ శిబిరాలకు హాజర అయ్యామని పేర్కొన్నారు. ఒక్కో జిల్లాలో ఒక్కో విధంగా చెల్లింపులు చేయడం పట్ల ఉద్యోగులు తీవ్ర ఆవేదన వ్యం చేస్తున్నారు. గతంలో పోల్చితే పోలింగ్ ఈ సారి చాలా కష్టమైందని, వెళ్లినప్పుడు, వచ్చినప్పుడు చాలా సేపు నిరీక్షించాల్సి వచ్చిందని సిబ్బంది చెబుతున్నారు. గొడ్డు చాకిరి చేయించుకుని తక్కువ మొత్తంలో చేతిలో పెట్టడం పట్ల లోలోపల కుమిలిపోతున్నారు.

## మైనర్ బాలికపై వేధింపులు :

పుంగనూరు,మే 20 ప్రభాతవార్త :

పట్టణానికి చెంది ఐదోతరగతి చదువుతున్న పదేళ్ళ మైనర్‌బాలికపై ఒక దుర్మార్గుడు అసభ్యంగా ప్రవర్తించడంతో పాటూ ఆకుటుంబంపై దాడులు చేస్తున్నప్పటికీ పోలీసులు పట్టించుకోక పోవడంతో ఈ విషయమై పలువురు అందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి. పట్టణానికి చెందిన ఒక కాంట్రాక్టు ఉద్యోగికి పదేళ్ళ కుమార్తె ఉంది. ఆ బాలికను ఇంటికి సమీపంలోని సుజయ్ అనే యువకుడు తరచూ వేధించేవాడు. ఈక్రమంలో ఆదివారం మధ్యాహ్నం ఆబాలిక తనను ఆయువకుడు బలవంతంగా ఇంటిలోనికి లాక్కువెళ్ళాడని బాలిక తల్లితండ్రులకు చెప్పింది. ఈవిషయమై ప్రశ్నించిన బాలిక తండ్రిపై యువకుడు దాడిచేసాడు. ఈవిషయమై పోలీసులకు ఫిర్యాదుచేసినా ఎటువంటి ఫలితం లేకపోయిందని బాలిక తండ్రి వాపోతున్నాడు. ఈవిషయమై న్యాయం చేయాలని బాధిత కుటుంబం విజ్ఞప్తి చేస్తోంది.

# ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట

**- రీచ్ల అనుమతుల గడువు ముగియడంతో రీచ్లను పరిశీలించిన జెసి పి.శ్రీనివాసులు**


ఇసుక రీచ్లను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు.

చిత్తూరు, మే 20 ప్రభాతవార్త: జిల్లాలో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడానికి జిల్లా అధికార యంత్రాంగం పక్కా చర్యలకు శ్రీకారం చుట్టిందని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. గుర్తింపు పొందిన ఇసుక రీచ్ల అనుమతుల గడువు ముగియడంతో జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు సోమవారం జిల్లా భూగర్భ గనుల శాఖ, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, గ్రౌండ్ వాటర్, ఇరిగేషన్, రవాణా శాఖ అధికారులతో పాటు చిత్తూరు ఆర్డీఓ చిన్నయ్యతో కలిసి చిత్తూరు రూరల్, గంగాధరనెల్లూరు, కార్వేటినగరం, నగరి మండలాల పరిధిలోని ఇసుక రీచ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జెసి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సూచనల మేరకు జిల్లాలో ప్రభుత్వం గుర్తించిన 14 ఇసుక రీచ్లను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు. జిల్లాలో ఇసుక రీచ్ల కమిటీకి ఛైర్మన్గా కలెక్టర్, వైస్ ఛైర్మన్గా జాయింట్ కలెక్టర్, సభ్యులుగా భూగర్భ గనుల శాఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, జిల్లా పంచాయతీ అధికారి, ఆర్డీఓ, గ్రౌండ్ వాటర్ శాఖ, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు వుంటారన్నారు. జిల్లాలో గతంలో 14 ఇసుక రీచ్లకు అనుమతులు ఇవ్వడం జరిగిందని ఈ 14 ఇసుక రీచ్ల అనుమతుల గడువు ప్రస్తుతం పూర్తయ్యిందన్నారు. చిత్తూరు రూరల్ మండల పరిధిలో అనంతాపురం, బిఎన్ఆర్ పేట, ఆనగల్లు, ముట్టు కూరు, జిడినెల్లూరు మండలంలో కొత్రకోన, ముక్కలత్తూరు, నందనూరు, కలిజవేడు గ్రామాలకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు పరిశీలించారు. జిల్లాలో వాగుల పరిసరాల్లో ఎక్కడా ఇసుక అక్రమ రవాణా జరుగకూడదని జెసి స్పష్టం చేశారు. ఎక్కడైనా ఇసుక అక్రమ రవాణా జరుగుతుంటే ప్రజాప్రతినిధులు, ప్రజలు సంబంధిత శాఖల అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులుతో పాటు ఎఎస్పీ, సెబ్ ఇన్ఛార్జీ సుబ్బరాజు, భూగర్భ గనుల శాఖ డిడి కెఎల్ఎం ప్రసాద్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎఇఇ మదన్మోహన్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ, చిత్తూరు ఆర్డీఓ చిన్నయ్య, భూగర్భ గనుల శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంగజాతరకు పక్కా బందోబస్తు

**- పోలీసు అధికారులకు ఎస్పీ మణికంఠ చందోలు దిశానిర్దేశం**

చిత్తూరు, మే 20 ప్రభాతవార్త: చిత్తూరు గంగజాతర పురస్కరించుకొని పోలీసు శాఖ పక్కా బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీ మణికంఠ చందోలు పోలీసు అధికారులు, సిబ్బందితో స్పష్టం చేశారు. చిత్తూరు నగరంలోని బజారువీధిలో మంగళ, బుధవారాల్లో జరుగనున్న నడివీధి గంగజాతరకు సంబంధించి సోమవారం చిత్తూరు సాయుధ దళ పెరేడ్ గ్రౌండ్లో జాతర బందోబస్తు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ మణికంఠ చందోలు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మణికంఠ చందోలు మాట్లాడుతూ చిత్తూరు నగరంలో ప్రతి ఏడాది గంగజాతర వైభవంగా నిర్వహిస్తారని, ఈ జాతరకు ఎక్కువ జనసందోహం హాజరు కావడంతో పోలీసులు నిరంతరం అప్రమత్తంగా వుండి పక్కాగా బందోబస్తు విధులు నిర్వహించాలన్నారు. జాతర సందర్భంగా ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది తమకు కేటాయించిన విధులను పక్కాగా నిర్వర్తించాలన్నారు. ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ నియంత్రణకు పక్కాగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల పోలింగ్ ప్రక్రియ పూర్తయి ఓట్ల లెక్కింపుకు సమయం దగ్గర పడుతున్న తరుణంలో పోలీసులు మరింత అప్రమత్తంగా విధులు నిర్వర్తించి ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా గొడవలు, శాంతి భద్రతలకు భంగం కలుగుతుందని అనుమానం వుంటే సత్వరం పైస్థాయి అధికారులకు ఈ విషయంను తెలియజేసి అదనపు సిబ్బంది వచ్చే వరకు అక్కడి పరిస్థితిని అదుపులో వుంచడానికి చర్యలు తీసుకోవాలన్నారు. జాతర సమయంలో రద్దీ అధికంగా వుండే అవకాశం వుండటంతో పిట్ప్యాకెటింగ్ జరిగే అవకాశాలు వుంటాయని పోలీసులు తమ విధులు నిర్వహిస్తునే ఇలాంటి వాటిని గమనిస్తుండాలన్నారు. ఎవరికైనా ఎదైనా సమస్య వుంటే అధికారుల దృష్టికి సత్వరం తీసుకెళ్ళాలన్నారు. జాతర సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరికి కేటాయించిన విధులను పక్కాగా నిర్వహించి గంగ జాతర ప్రశాంత వాతావరణంలో ముగిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు డిఎస్పీ రాజగోపాల్రెడ్డి, వన్టౌన్ ఇన్స్పెక్టర్ విశ్వనాధరెడ్డి, టుటౌన్ ఇన్స్పెక్టర్ ఉలసయ్య, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.


చిత్తూరు గంగజాతర పురస్కరించుకొని పోలీసు అధికారులు, సిబ్బందికి దిశానిర్దేశం చేస్తున్న ఎస్పీ

# గంగమ్మ తల్లికి సారె సమర్పించిన నగర మేయర్


గంగమ్మకు సారె తీసుకొస్తున్న నగర మేయర్ శిరీష దంపతులు



తిరుపతి కార్పొరేషన్, మే 20 ప్రభాతవార్త : తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ జాతరలో భాగంగా సోమవారం ఉదయం మేయర్ ఇంటి వద్ద నుండి గంగమ్మకు సారె ఊరేగింపుతో సమర్పించారు. శ్రీ తాతయ్యగుంట గంగమ్మ తల్లికి తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష దంపతులు వైష్ణవి ఆసుపత్రి అధినేత డాక్టర్ మునిశేఖర్ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని సారె సమర్పించారు. తిరుమల తిరుపతి దేవస్థానం అధ్యక్షుడు, శాసనసభ్యులు భూమన కరుణాకర్ ఒరెడ్డి, తిరుపతి అసెంబ్లీ అభ్యర్థి భూమన అభినయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మేయర్ మాట్లాడుతూ తిరుపతిలో శ్రీతాతయ్యగుంట గంగమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా జరపడం ఆనవాయితీగా వస్తుందని తెలియజేసారు. అమ్మవారి జాతర 1400 సంవత్సరాల నుంచి జరుగుతుందని తెలిపారు. తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతరను గత సంవత్సరం ప్రభుత్వం వారు రాష్ట్ర పండుగ గుర్తింపు పొందిందని తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో మేయర్తో పాటు ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, అభినయ్, డాక్టర్ ముని శేఖర్, దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, కార్పొరేటర్ ప్రవళిక, తులసి యాదవ్, దేవదానం, శంకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సురేష్, హేమంత్, వెంకటేష్ రెడ్డి, చింతా రమేష్, మల్లంగుంట రవిచంద్రరెడ్డి, మస్తానమ్మ, లక్ష్మయ్య యాదవ్, సోమశేఖర్ తదితరులు ఉన్నారు.

## నేడు అగ్రహారం జాతర...విస్తృత స్థాయిలో ఏర్పాట్లు



శ్రీకాళహస్తి, మే 20 ప్రభాతవార్త : తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వేసవి సమయంలో జాతర్లు,పొంగళ్ళు సంబరాలు చోటు చేసుకున్నాయి.ఈ నేపధ్యంలో తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర తో పాటు శ్రీకాళహస్తిలోని బాబూ అగ్రహారంలో జాతర నిర్వహించటం ఆనవాయితి.ఈ నేపధ్యంలో ఆదివారం రాత్రి చాటింపుతో జాతర సంబరాలు చోటు చేసుకున్నాయి. ఇక్కడ జాతరను యువకులు నిర్వహిస్తున్నారు. వారం రోజుల నుంచి అగ్రహారం జాతర సన్నాహాల్లో నిర్వహణ కమిటి తలమునకలై ఉన్నారు. జాతర సందర్భంగా అగ్రహారంలో సంబరాలు చోటు చేసుకున్నాయి.ఓ వైపు వేషాలు,మరో వైపు అమ్మవారికి అలంకారాలు చోటు చేసుకున్నాయి.

**నేడు పొన్నాలమ్మకు పొంగళ్ళు:**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వెలసిన గ్రామదేవతగా 'పానగల్లోని పొన్నాలమ్మ' ఆలయంలో పొంగళ్ళు సంబరాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. పొన్నాలమ్మ ఆలయం చుట్టుపక్కల ఏడు గ్రామాలకు ఈ ఆలయం వేదికగా ఉంది. పానగల్, అగ్రహారంలలో జాతర సందర్భంగా ఇక్కడ పొంగళ్ళు నిర్వహించటం ఆనవాయితి. ఈ ఆలయ నిర్వాహకులు పొంగళ్ళు నిర్వహించుటకు చక్కటి ఏర్పాట్లు చేసారు. గతంలో నిరాదరణకు గురైన ఈ ఆలయం ప్రస్తుత చైర్మెన్ పుదూరు లక్ష్మణరెడ్డి సారధ్యంలో చక్కగా అభివృద్ధి చెందింది. ఈ నేపధ్యంలో జాతర్ల సందర్భంగా పొంగళ్ళు పెట్టుకోవటానికి వేల సంఖ్యలో మహిళలు కదలి వస్తారు. వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా మంచినీటి సదుపాయం స్థలం కేటాయించారు.

## అక్రమకట్టడాలను అడ్డుకుంటున్నా ఆగని నిర్మాణాలు



తొట్టంబేడు, మే 20 ప్రభాతవార్త : అక్రమకట్టడాలపై పత్రికల్లో ప్రధాన పత్రికల్లో వార్త కథనాలు ప్రచురించినా అధికారులు తూతూ మంత్రంగా చర్యలుతీసుకుంటున్నారు. ఈనేపధ్యంలో తహశీల్దార్ కార్యాలయానికి కూతవేటుదూరంలోనే సర్వే నంబర్ 42లో కోట్లు విలువైన స్థలంలో కట్టడాలు నిర్మిస్తున్నారని వార్త పత్రికలో కథనం రావడంతో తహశీల్దార్ శివరామసుబ్బయ్య స్పందించి సంబంధిత విఆర్ఓ మునికుమారిని అక్కడకు పంపారు. అయితే విఆర్ఓ ఉన్నంత వరకు అక్రమకట్టడాల నిర్మాణాలు చేపట్టరాదని, చేపడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించినా సరే అన్న వారు తీరా విఆర్ఓ అటు వెళ్ళాక తిరిగి నిర్మాణాలు చేపట్టారు. దీంతో తహశీల్దార్ను వివరణ కోరగా మీపని మీరు చేయడం.. మా పని మేము చేస్తాం అంటూ పేర్కొన్నారు. అయితే కళ్ళముందే కోట్లు విలువైన స్థలాలన్నీ కబ్జాకు గురవుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదో తెలియడం లేదు. ఇకనైనా జిల్లా కలెక్టర్ దీనిపై స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పులివర్తి నానికి పలువురు పరామర్శ



తిరుపతిరూరల్, మే 20 ప్రభాతవార్త: పోలింగ్ అనంతరం స్ట్రాంగ్ రూమ్స్ పరిశీలన నిమిత్తం శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయానికి వెళ్ళి చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిపై వైకాపా నాయకులు దాడి చేసిన విషయం తెల్సిందే. దాడిలో అస్వస్థకు గురైన పులివర్తి నాని స్విమ్స్ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స తీసుకున్న విషయం పాఠకులకు తెల్సిందే. సోమవారం పులివర్తి నానిని టిడిపి సీనియర్ నాయకులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి, తుడ మాజీ చైర్మెన్ నరసింహయాదవ్, టౌన్బ్యాంక్ మాజీ చైర్మెన్ పులిగోరు మురళిరెడ్డి తదితరులు పరామర్శించారు. నాని వైసిపి రౌడీ మూకల దాడిని తీవ్రంగా ఖండించారు. నాని త్వరగా కోలుకోవాలని, నాని ఆత్మస్థైర్యంతో ఉండాలని ఆకాంక్షించారు.

## షార్లో ఉత్సాహంగా యువికా కార్యక్రమం




శ్రీహరికోట (తడ), మే 20 ప్రభాతవార్త : ఇస్రో ఆధ్వర్యంలో జరుగుతున్న యువి-2024 కార్యక్రమం షార్లో ఉత్సాహంగా జరుగుతోంది. యువ శాస్త్రవేత్తలను వెలికి తీయడానికి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ యువికా కార్యక్రమాలు చేపడుతోంది. ఇందులో భాగంగా శ్రీహరికోటలో ఇటీవల ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అప్పటి నుంచి పలు సాంకేతిక అంశాలపై ప్రముఖుల ఉపన్యాసాలు ఏర్పాటు చేశారు. యువికలో ఎంపికైన విద్యార్థులు కూడా శ్రీహరికోట అంతరిక్ష కేంద్రంలోని వివిధ విభాగాలను పరిశీలించారు. ఈ నెల 24న ఈ కార్యక్రమానికి సంబంధించి బహుమతుల పంపిణీ జరుగుతుందని షార్ అధికారులు తెలిపారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ బెంగళూరు నుంచి వర్చువల్ ద్వారా ప్రసంగిస్తారని పేర్కొన్నారు.

## జాతర ప్రశాంతంగా జరుపుకోండి: దగ్గుమళ్ల, గురజాల



చిత్తూరురూరల్, మే 20 ప్రభాతవార్త: అమ్మలగన్న అమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ గంగజాతర నేపధ్యంలో ఎన్డీఏ కూటమి చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాద రావు, చిత్తూరు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి గురజాల జగన్మోహన్లు నగరవాసులకు గంగజాతర శుభాకాంక్షలు తెలిపారు. గంగమ్మ కరుణా కటాక్షాలతో సకాలంలో వర్షాలు విస్తారంగా కురిసి పాడిపంటలతో ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని గంగమ్మ తల్లిని ప్రార్థించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ అందాలని ఆకాంక్షించారు.

## అమ్మవారికి బంగారు..వెండి ఆభరణాలు అప్పగింత



కుప్పం, మే 20 ప్రభాతవార్త: కుప్పం గ్రామదేవత శ్రీ తిరుపతి గంగమాంబ అమ్మ వారి జాతర సందర్భంగా అమ్మవారికి అలంకరించే బంగారు, వెండి ఆభరణాలను సోమవారం ఆలయ ఛైర్మన్ కెఎ మంజునాథ్ కుమార్ దంపతులు సంప్రదాయ రీతిలో ఆలయం వద్దకు తీసుకువచ్చి అమ్మవారికి అప్పగించారు. సోమవారం మధ్యాహ్నం మేళతాళాల మధ్య అమ్మవారి నగలను ఛైర్మన్ దంపతులు తన నివాసం నుంచి ఊరేగింపుగా తీసుకువచ్చారు. కార్యక్రమాల్లో అర్చకులు సోమశేఖరశాస్త్రి, పూజారులు షణ్ముగం, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు ప్రారంభం



నారాయణవనం, మే 20 ప్రభాతవార్త : నారాయణవనంలో వెలసిన పద్మావతిదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించి టిటిడి అధికారులు చేసిన ఏర్పాట్లు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. సోమవారం రాత్రి కల్యాణ వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలకు సంబంధించి అంకురార్పణ ఘనంగా నిర్వహించారు. తొమ్మిదిరోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు సంబంధించి ఎలాంటి ఆటంకం కలగకుండా దగ్గరుండి సేనాధిపతి జరపుతారన్నది ఆనవాయితీ. అంతకు ముందు ఆలయంలో శ్రీవారికి ఉదయం సుప్రభాతసేవ, నిత్యకైంకర్య పూజా కార్యక్రమాలు, శుద్ధి, తోమాలసేవ, గంట, బలి, సర్వదర్శనం కల్పించారు. రాత్రి శ్రీదేవి,భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరునితో పాటు సేనాధిపతిని తిరుచ్చి వాహనంపై గ్రామ వీధుల్లో ఊరేగించారు. ఊరేగింపు సందర్భంగా భక్తులు అడుగడుగునా హారతులు సమర్పించుకున్నారు. పుత్తూరు, నారాయణవనంలో కటౌట్లు, కరపత్రాలను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇఒ నాగరత్న, ఎఇఒ పార్థసారధి, సూపరింటెండెంట్ ధర్మయ్య, ఆలయ పర్యవేక్షకులు నాగరాజు, సివిల్ ఇంజనీర్ ఎఇఇ గురుప్రసాద్, ఆర్జితం ఇన్స్పెక్టర్ భరత్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

**నేడు ధ్వజారోహణం :**

కల్యాణవేంకటేశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబందించి మంగళవారం ఉదయం 7.45నుంచి9.00 గంటల మధ్య మిథున లగ్నంలో ధ్వజారోహణం నిర్వహించడం జరుగుతుందని టిటిడి అధికారులు తెలిపారు. అదేరోజు రాత్రి శ్రీవారు ఉభనాంచారులతో కలిసి పెద్దశేషవాహనంపై ఊరేగింపు ఉంటుందన్నారు.

## ముగిసిన శ్రీ సదాశివేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

పుత్తూరురూరల్, మే 20 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణంలోని శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ధ్వజావరోహణంతో ముగిసింది. ఆలయంలోని మూల ఉత్సవ విగ్రహాలకు అభిషేకాలు, అలంకరణలు చేశారు. సాయంత్రం వేద పండితులు ధ్వజావరోహణం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారంతో ముగిసింది. అనంతరం రాత్రి ఏకాంత సేవ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు చేశారు.

## అరుణాచలేశ్వరస్వామి సేవలో మంత్రి రోజా



పుత్తూరు, మే 20 ప్రభాతవార్త : రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా సోమవారం తమిళనాడు రాష్ట్రంలోని తిరువణ్ణామలైలో నెలవైన అరుణాచలేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తి ప్రపత్తులతో స్వామిని సేవించి తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో వైసిపి గెలిచి జగన్మోహనరెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని, నగరిలో ఎమ్మెల్యేగా తాను మూడో సారి గెలిచి హ్యాట్రిక్ సాధించాలని కోరుకున్నట్టు తెలిపారు. నాలుగేళ్లుగా నగరిలో పార్టీలో కోవర్టులు కుట్రలు చేశారన్నారు. అయినా తాను అభివద్ధే లక్ష్యంగా పనిచేశానని, ప్రజలు తనకు అండగా నిలిచారని తెలిపారు.

## సున్నపుకుండల వేషంలో గంగమ్మకు పూజలు



తిరుపతి,మే 20ప్రభాతవార్త: తాతయ్యగుంటగంగమ్మ జాతరలో సోమవారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక అబిషేకం చేసి అమ్మవారిని సున్నపుకుండల వేషధారణలో అలంకరించారు. అమ్మవారిని రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేసి భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

## కన్నులపండువగా చిన్నకొట్టాయ్ ఉత్సవం



శ్రీకాళహస్తి,మే 20 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురువారం నుంచి చిన్న కోటాయ్ ఉత్సవం ప్రారంభం అయ్యింది. సోమవారం సాయంత్రం ఆలయంలోని అలంకారమండపం వద్ద స్వామి అమ్మవార్ల ఉత్సవర్లను చక్కగా రాజేష్ గురుకుల్, సూరి గురుకుల్ అలంకరించారు. వేసవి కాలంలో చిన్న కోటాయ్ ఉత్సవాలను పది రోజులపాటు జరిగే ఉత్సవాలను గురువారం ఆలయ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సంకల్పంతో శ్రీకారం చుట్టారు. చిన్న కోటాయ్ ఉత్సవం సందర్భంగా అలంకార మండపాన్ని చక్కగా మామిడి తోరణాలతో, అరటి చెట్లతో ముస్తాబు చేసారు. ఆలయ పారోహితులు అర్ధగిరి స్వామి వేదమంత్రాలనుపఠిస్తుండగా, ఆలయ అర్చకులు కరుణాకర్ గురుకుల్ ప్రత్యేక పూజలు జరిపారు. తరువాత స్వామి అమ్మవార్ల ఉత్సవర్లను ఊరేగింపుగా ఆవరణలోని పొగడ చెట్టు కిందకు తెచ్చారు. కాగా ఇక్కడ చక్కగా వట్టివేళ్ళ పరదాలు ఏర్పాటు చేసారు. స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు షోడషాభిషేకాలు జరిపారు. ఆలయ అర్చకులు చక్కగా అలంకరించి పూజలు, నైవేద్యాలు అందించారు. తరువాత ఊరేగింపు జరిపారు. అలంకార మండపంలో చేర్చారు.

## కన్నుల పండువగా శేషవాహన సేవ...తిరుచ్చిపై దర్శనం



శ్రీకాళహస్తిరూరల్,మే 20 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామంలో వెలసిన శ్రీదేవి,భూదేవి సమేత చెన్న కేశవ స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం స్వామి అమ్మవార్లు తిరుచ్చి వాహనంలో భక్తులకు దర్శనం భావం కల్పించారు. ఇక సాయంత్రం స్వామి అమ్మవార్లను చక్కగా అలంకార మండపంలో ముస్తాబు చేసారు. శేష వాహనంలో ప్రతిష్టించి మేళ తాళాలు, మంగళ వాయిద్యాలతో గ్రామోత్సవం నిర్వహించారు. ఉభయదారుడు కందాటి మునిరెడ్డి కుటుంబసభ్యులు వెంటరాగా చిన్న ఆలయాల ఇన్చార్జి లక్ష్మయ్య,దుర్గా ప్రసాద్ల పర్యవేక్షణలో ఉత్సవం కన్నుల పండువగా సాగింది.

## శివయ్య సేవకు పెరుగుతున్న భక్తులు

**30వేల మంది దర్శనం- అభిషేకాలకు పెరుగుతున్న ఆదరణ**



శ్రీకాళహస్తి, మే 20 ప్రభాతవార్త : దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. సోమవారం ఆలయం భక్తులతో కిట కిట లాడింది. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించు కుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. దాంతో రద్దీ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతు దోష నివారణ పూజల కోసం భక్తులు నిరీక్షించారు. ఉదయం నుంచి ఆలయంలోనూ, పట్టణంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సోమవారం 30వేల మంది దర్శనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఇక వరుస సేలవులతో రద్దీ పెరుగుతుందని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఒ ఎస్వి నాగేశ్వరరావు వివరించారు. సోమవారం ఉదయం నుంచి భక్తులు రద్దీగా కనబడ్డారు. ముఖ్యంగా ఆలయంలో నిర్వహించే అభిషేకాలకు రద్దీ చోటు చేసుకుంది. ప్రత్యేకదర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు 5230 మంది కాగా రాహుకేతుదోష నివారణ పూజలు ఐదువేల మంది జరిపించుకున్నారు. అభిషేకాలకు రద్దీ ఏర్పడింది. రికార్డు స్థాయిలో 163 మంది అభిషేకాలు జరిపించుకోగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రభిషేకాలు 61 జరిగాయి. అర్చనలు 107, గోపూజలకు 62 మంది దీపారాధన 31 హోమాలు 4 జరిగినట్లు అధికారులు వివరించారు.

**తండోపతండాలుగా భక్తులు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన లభిస్తుంది. దేశ విదేశాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల సమస్యలు వచ్చిన తరువాత కానీ అర్థం కావటం లేదు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామన్య భక్తులు బస కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడ రద్దీ రోజుల్లో గదులు వేలరూపాయలు పలుకుతుంటే వచ్చిన సామన్య భక్తులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితి చోటు చేసుకుంటుంది. దేవస్థానంకు సంబంధించిన గదులు పరిమితంగా ఉన్నాయి. కొత్తగా లోబావిలో కైలాస సదన్లో 125 గదులున్నా తగిన సమాచారం లేదు. వాటికి సంబంధించి కూడా సమాచారం లేదు. దాంతో ఆటోల డ్రైవర్ల ఇష్టారాజ్యంగా మారింది.

**CHANGE OF NAME**

I, BUKKE LAKSHMI (Old Name) R/at 23/11, Kolimimitta, Polimerapalli, T Sundupalli, Annamayya Dt, AP. have changed my name to (New Name) BUKKE LAKSHMI DEVI W/O BUKKE BABU NAIK. Old PPT No T7049577.